నినాదం
నిఖార్సైన జర్నలిజం
కరీంనగర్ - నిజామాబాద్ - ఆదిలాబాద్ - పెద్దపల్లి | సోమవారం, 17 ఆగస్టు 2026



# ఎమ్మెల్యే ఇంట పెళ్లికి హాజరైన సీఎం రేవంత్ రెడ్డి

- జుక్కల్ ఎమ్మెల్యే కూతురు వివాహానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.
- వివాహ విందు హాజరు.
- నూతన వధూవరులను ఆశీర్వదించిన సీఎం

కామారెడ్డి రూరల్,ఆగస్టు 16 ( నినాదం ) : జుక్కల్ నియోజకవర్గంలోని బిచ్కుంద మండలం కంధర్‌పల్లి గ్రామంలో ఆదివారం సందడి నెలకొంది.జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంత్ రావు కుమార్తె జొనిట-దాస్ వివాహ విందు కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించారు.



## మధ్యాహ్నం హైదరాబాద్ నుంచి..

మధ్యాహ్నం 12:40 గంటలకు హెలికాప్టర్ ద్వారా గ్రామ శివారులోని హెలిప్యాడ్ వద్దకు సీఎం రేవంత్రెడ్డి చేరుకున్నారు.అక్కడి నుంచి 12:45 గంటలకు వివాహ వేడుక జరుగుతున్న ప్రాంగణానికి రాగా..ఎమ్మెల్యే లక్ష్మీకాంత్ రావు కుటుంబ సమేతంగా ఘనంగా స్వాగతం పలికారు.వేదికపైకి చేరుకున్న ముఖ్యమంత్రి వధూవరులు జొనిట,దాస్లను ఆశీర్వదించి వారి వైవాహిక జీవితం సుఖంగా సాగాలని శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఎమ్మెల్యే కుటుంబ సభ్యులతో కొద్దిసేపు ముచ్చటించారు.

## 20 నిమిషాల వరకు..

సుమారు 20 నిమిషాల పాటు వేడుకలో పాల్గొని, ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం అక్కడి నుంచి తిరుగుపయనమయ్యారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్,మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి,ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు,జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్,ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ,కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్,ఎస్పీ రాజేష్ చంద్ర పాల్గొన్నారు.సీఎం పర్యటన నేపథ్యంలో గ్రామం అంతా భారీ పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.





# ఆత్మీయ కలయికకు వేదికైన వేడుక..

జుక్కల్ వివాహ వేడుకలో సీఎం రేవంత్ రెడ్డితో మద్ది చంద్రకాంత్ రెడ్డి ఆత్మీయ పలకరింపు.. సత్కారం

బిక్కనూర్,ఆగస్టు 16 (నినాదం): జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు కుమార్తె వివాహ వేడుక ఆత్మీయ కలయికలకు వేదికగా నిలిచింది. ఈ వేడుకకు హాజరైన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డిని కామారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.



# రజత పతక విజేత రష్మితకు అలీ షబ్బీర్  ఘన సన్మానం

కామారెడ్డి రూరల్,ఆగస్టు 16 ( నినాదం ) : ప్రపంచ సెయిలింగ్ ఛాంపియన్‌షిప్‌లో ఇటలీ లో జరిగిన పోటీల్లో రజత పతకం సాధించి దేశానికి,తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచిన రిశ్విత సుంచనకో టను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ఘనంగా సన్మానించారు.ఆదివారం కామారెడ్డి నియోజకవర్గ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో రిశ్వితను శాలువాతో సత్కరించి,అభినందనలు తెలిపారు.అంత ర్జాతీయ స్థాయిలో ప్రతిభను చాటుతూ రజత పతకం సాధించడం ఎంతో గర్వించదగ్గ విషయమని షబ్బీర్ అలీ పేర్కొన్నారు.రిశ్విత సాధించిన ఈ అద్భుత విజయం తెలంగాణ యువతకు,ముఖ్యంగా క్రీడాకారులకు ఎంతో స్ఫూర్తిదాయకమని ఆయన అన్నారు.పట్టుదల,కృషి,ప్రతిభతో అంతర్జాతీయ స్థాయిలో విజయాలు సాధించవచ్చని రిశ్విత నిరూపించిందని పేర్కొన్నారు.రిశ్విత భవిష్యత్తులో మరెన్నో అంతర్జాతీయ విజయాలు సాధించి దేశానికి మరింత పేరు ప్రతిష్టలు తీసుకురావాలని షబ్బీర్ అలీ మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.ఆమె క్రీడా ప్రస్థానంలో అవసరమైన ప్రోత్సాహం,సహకారం అందించేందుకు తాను ఎల్లప్పుడూ ముందుంటానని తెలిపారు.



# తాళం వేసిన ఇంట్లో భారీ చోరీ..వారం రోజుల్లోనే ఛేదన

### 16 తులాల బంగారం,రూ.50 వేల నగదు స్వాధీనం - నిందితుడు అరెస్ట్.

### సీసీ కెమెరాలు,సాంకేతిక పరిజ్ఞానంతో కేసును ఛేదించిన దేవునిపల్లి పోలీసులు.





కామారెడ్డి రూరల్,ఆగస్టు 16 ( నినాదం ) : తాళం వేసిన ఇంటిని లక్ష్యంగా చేసుకుని భారీ చోరీకి పాల్పడిన నిందితుడిని దేవునిపల్లి పోలీసులు వారం రోజుల్లోనే అరెస్ట్ చేశారు.నిందితుడి నుంచి సుమారు 16 తులాల బంగారు ఆభరణాలు,రూ.50 వేల నగదు, మొబైల్ ఫోన్ తదితర వస్తువులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.సీసీ కెమెరాల ఫుటేజీలు,సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి పోలీసులు కేసును ఛేదించారు.దేవునిపల్లి పోలీసుల వివరాల ప్రకారం.. విద్యుత్ నగర్ కాలనీకి చెందిన మామిండ్ల లావణ్య తన ఇంటికి ఈ నెల 7న ఉదయం 8.30 గంటలకు తాళం వేసి తల్లి ఇంటికి వెళ్లారు.మరుసటి రోజు ఉదయం ఇంటికి తిరిగి వచ్చేసరికి తలుపు గొళ్లెం పగులగొట్టి ఉండటాన్ని గమనించారు.ఇంట్లోకి వెళ్లి చూడగా వస్తువులు చిందరవందరగా పడి ఉండటంతో పాటు బీరువా తాళం కూడా పగులగొట్టి ఉంది.పరిశీలించగా సుమారు 16 తులాల బంగారు ఆభరణాలు,30 తులాల వెండి వస్తువులు, నగదు చోరీకి గురైనట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఫిర్యాదు మేరకు దేవునిపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు కామారెడ్డి డీఎస్పీ మధుసూదన్ ఆధ్వర్యంలో కామారెడ్డి రూరల్ ఇన్‌స్పెక్టర్ శ్రీధర్ గౌడ్,సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ రామన్,దేవునిపల్లి ఎస్ఐ రంజిత్,సీసీఎస్ ఎస్ఐ మహేష్ ఆధ్వర్యంలో నాలుగు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు.దర్యాప్తులో భాగంగా పరిసర ప్రాంతాల్లోని సీసీ కెమెరాల ఫుటేజీలను పోలీసులు క్షుణ్ణంగా పరిశీలించారు.సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి అనుమానాస్పద వ్యక్తుల కదలికలను గుర్తించారు.ఈ క్రమంలో శనివారం మధుర నగర్ ప్రాంతంలో పోలీసుల పెట్రోలింగ్ వాహనాన్ని చూసి పారిపోయేందుకు ప్రయత్నించిన నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.విచారణలో నిందితుడు వడ్ల శ్రీనివాస్ (40),దేవునిపల్లి,కామారెడ్డిగా గుర్తించారు.అప్పులు,ఆర్థిక ఇబ్బందుల కారణంగా సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో చోరీకి పాల్పడినట్లు విచారణలో వెల్లడైనట్లు పోలీసులు తెలిపారు.ఈ నెల 7న తాళం వేసి ఉన్న ఇంటిని గుర్తించిన శ్రీనివాస్.రాత్రి సమయంలో పాత ఇంటి వద్ద ఉన్న ఇనుప రాడ్‌ను తీసుకుని,ఇంటి పక్కనున్న ఖాళీ స్థలం ద్వారా కాంపౌండ్ వాల్ ఎక్కి ఇంట్లోకి ప్రవేశించినట్లు పోలీసులు తెలిపారు.అనంతరం బెడ్‌రూమ్‌లోని బీరువా తాళాన్ని ఇనుప రాడ్‌తో పగులగొట్టి బంగారు ఆభరణాలు,వెండి వస్తువులు,నగదు అపహరించినట్లు విచారణలో వెల్లడైంది.స్వాధీనం చేసుకున్న వస్తువులు బంగారు నల్లపూసల త్రాడు,రెండు బంగారు చైన్లు,ఏడు బంగారు ఉంగరాలు,ఒక జత కమ్మల బుట్టలు,మూడు జతల కమ్మలు,రెండు గోల్డ్ బిస్కెట్లు, నాలుగు గోల్డ్ బిస్కెట్ చిన్న ముక్కలు,ఒక మొబైల్ ఫోన్‌తో పాటు రూ.50 వేల నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.పోలీసులకు ఎస్పీ అభినందనలు వారం రోజుల్లోనే కేసును ఛేదించి నిందితుడిని అరెస్ట్ చేయడంతో పాటు చోరీకి గురైన బంగారు ఆభరణాలు,నగదు తదితర వస్తువులను స్వాధీనం చేసుకున్న పోలీసు బృందాలను జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర ప్రత్యేకంగా అభినందించారు.కేసు ఛేదనలో కీలకంగా పనిచేసిన కామారెడ్డి డీఎస్పీ మధుసూదన్,కామారెడ్డి రూరల్ ఇన్‌స్పెక్టర్ శ్రీధర్ గౌడ్,సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ రామన్,దేవునిపల్లి ఎస్ఐ రంజిత్,సీసీఎస్ ఎస్ఐ మహేష్తో పాటు సిబ్బంది రాజేందర్,రవి,శ్రీనివాస్,లక్ష్మీకాంత్,దేవునిపల్లి సిబ్బంది రవికిరణ్,రవిలను ఎస్పీ అభినందించారు.

## వివాహ శుభకార్యాల్లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించిన ఏలే మల్లికార్జున్.



కామారెడ్డి రూరల్,ఆగస్టు 16 ( నినాదం ) : నినాదం నిజాంసాగర్ మండలంలోని బంజపల్లి,గోర్గల్ గ్రామాలకు చెందిన కుటుంబాల వివాహ శుభకార్యాలు పిట్లంలోని ఫంక్షన్ హాళ్లలో ఘనంగా నిర్వహించారు.ఈ వివాహ వేడుకలకు కామారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ హాజరై వధూవరులను ఆశీర్వదించారు. నూతన దంపతులు సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు,బంధుమిత్రులతో కలిసి ఆయన నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు.

### అటల్ బిహారీ వాజపేయికి

## బీజేపీ నేతల ఘన నివాళి



భిక్కనూర్,ఆగస్టు16 (నినాదం): భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపక సభ్యులు, మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బిహారీ వాజపేయి వర్ధంతి సందర్భంగా భిక్కనూర్ మండల శాఖ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమాన్ని బీజేపీ మండల అధ్యక్షుడు ఉప్పరి రమేశ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు అటల్ బిహారీ వాజపేయి దేశానికి అందించిన సేవలను స్మరించుకున్నారు. దేశాభివృద్ధికి, సుపరిపాలనకు ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు అత్తెల్లి తిరుమలేశ్, పొన్నాల రంజిత్ కుమార్, మండల ఉపాధ్యక్షుడు నరేందర్ రెడ్డి, కిసాన్ మోర్చా అధ్యక్షుడు జైపాల్ రెడ్డి, లక్ష్మీదేవిపల్లి సర్పంచ్ లింగారెడ్డి, మహేందర్ రెడ్డి, పుట్నాల పవన్, సందీప్, హరీష్, డప్పు శ్రీను, సాయిరెడ్డి, రాజిరెడ్డి, సాము మహేందర్ రెడ్డి తదితర బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# పెన్షన్లపై టీఆర్ఎస్‌కు మాట్లాడే అర్హత ఎక్కడిది?

### కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మహమ్మద్ రైస్




మెట్ పల్లి ఆగస్ట్ 16 : ( నినాదం): పెన్షన్లపై టీఆర్ఎస్ నాయకులు ఆందోళనలు చేయడం హాస్యాస్పదమని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మహమ్మద్ రైస్ విమర్శించారు. టీఆర్ఎస్ ప్రభుత్వం దాదాపు పదేళ్లు అధికారంలో ఉన్న సమయంలో పేదలకు కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయకుండా ఇప్పుడు పెన్షన్ల పేరుతో రాజకీయాలు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు... ఆదివారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మహమ్మద్ రైస్ మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం అర్హులైన పేదలకు రేషన్ కార్డులు అందించడంతో పాటు సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేసేందుకు చర్యలు చేపట్టిందన్నారు. వృద్ధులు, బీడీ కార్మికులకు పెన్షన్లు ఇవ్వబోమని కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కడా ప్రకటించలేదని, అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్లు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. పేదల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుంటే.. రాజకీయ లబ్ధి కోసం టీఆర్ఎస్ నాయకులు ఆందోళనలు చేయడం సరికాదని రైస్ అన్నారు. గత ప్రభుత్వ హయాంలో రేషన్ కార్డులు అందక పేదలు ఎదుర్కొన్న ఇబ్బందులకు టీఆర్ఎస్ నాయకులు ముందుగా సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం నిలిపివేయలేదని స్పష్టం చేశారు. సంబంధిత అంశంపై కోర్టు స్టే ఉన్న విషయాన్ని ప్రజలకు వివరించకుండా ప్రభుత్వంపై నిందలు వేయడం సరికాదన్నారు. వాస్తవాలను ప్రజలకు వివరించి మాట్లాడాలని సూచించారు. కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్‌కు పేదలపై నిజమైన చిత్తశుద్ధి ఉంటే.. టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రేషన్ కార్డులు ఎందుకు మంజూరు కాలేదో ప్రజలకు సమాధానం చెప్పాలని మహమ్మద్ రైస్ డిమాండ్ చేశారు. అనంతరం ధర్నాలు, ఆందోళనలు చేపట్టాలని సూచించారు.అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్ మాసుల ప్రవీణ్, బత్తుల నరేష్, పందిరి రమేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు పెంట ప్రణయ్, పట్టణ ప్రధాన కార్యదర్శి కిరణ్, కాంగ్రెస్ నాయకులు దానిపల్లి గణేష్, సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందే మారుతి, సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు సురేష్, మైనార్టీ నాయకుడు షేక్ మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్న ఎమ్మెల్యే కుమార్తె వివాహ విందు

బిచ్కుంద ప్రతినిధి ఆగస్ట్ 16 : ( నినాదం): కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలోని DBL ప్రాంగణంలో ఆదివారం జరిగిన శుభకార్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

**జుక్కల్ ఎమ్మెల్యే కుమార్తె వివాహ విందు:**

జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు అర్చన గారి కుమార్తె వివాహ విందు కార్యక్రమాన్ని ఐదీూ ప్రాంగణంలో ఘనంగా ఏర్పాటు చేశారు.

**సీఎం రేవంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా:**

ఈ వివాహ విందుకు ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. సీఎం రాకతో ప్రాంగణం అంతా పండుగ వాతావరణం నెలకొంది.

**పెద్ద ఎత్తున జనం:**

ఈ శుభకార్యంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ శెట్కార్,ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్,జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్, కామారెడ్డి జిల్లా అధ్యక్షులు ఏలే మల్లికార్జున్,జిల్లా పోలీస్ సిబ్బంది,జిల్లా నలుమూల నుండి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు. వధూవరులను అభినందించి ఆశీర్వదించారు.సీఎం రేవంత్ రెడ్డిని చూసేందుకు స్థానికులు భారీగా తరలిరావడంతో బిచ్కుంద పట్టణం సందడిగా మారింది.





# గుండు గుట్టకు.... గండి?

### సెలవు రోజులు, రాత్రివేళల్లోనూ మొరం తరలింపు?

### ట్రాక్టర్ల రాకపోకలపై సంబంధిత అధికారుల నిర్లక్ష్యం





మెట్ పల్లి ఆగస్ట్ 16 : (నినాదం): పట్టణ శివారులోని వెంకట్రావుపేట సమీప గుండు గుట్టలో మట్టి, మొరం తవ్వకాలు జరుగుతున్నాయనే ఆరోపణలు చర్చనీయాంశంగా మారాయి. గుట్ట నుంచి మట్టి, మొరం తవ్వి ట్రాక్టర్ల ద్వారా తరలిస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు. సెలవు రోజులు, రాత్రివేళల్లోనూ వాహనాల రాకపోకలు కనిపిస్తున్నాయని పేర్కొంటున్నారు.

**అనుమతులు ఉన్నాయా?**

గుట్ట ప్రాంతంలో యంత్రాలతో తవ్వకాలు జరుగుతున్నట్లు స్థానికులు చెబుతుండటంతో అనుమతులపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. తవ్వకాలకు సంబంధిత శాఖల అనుమతులు ఉన్నాయా? ఉంటే వాటి పరిధిలోనే పనులు జరుగుతున్నాయా? అన్నది అధికారుల పరిశీలనతో తేలాల్సి ఉంది.

**రాత్రివేళల్లో రాకపోకలు**

రాత్రి వేళల్లో గుట్ట వైపు ట్రాక్టర్లు తిరుగుతున్నట్లు స్థానికులు చెబుతున్నారు. దీంతో మట్టి, మొరం తరలింపునకు సంబంధించి రవాణా నిబంధనలు, రాయల్టీ చెల్లింపులపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి. అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు చేపట్టాలని కోరుతున్నారు.

**సంయుక్త తనిఖీలకు డిమాండ్**

రెవెన్యూ, మైనింగ్, పోలీసు శాఖల అధికారులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించి తవ్వకాలకు సంబంధించిన అనుమతులు, రవాణా వివరాలు, రాయల్టీ చెల్లింపులను పరిశీలించాలని స్థానికులు కోరుతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా తవ్వకాలు జరుగుతున్నట్లు తేలితే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

**రెవెన్యూ అధికారుల తనిఖీలతో నే స్పష్టత:**

గుండు గుట్టలో తవ్వకాలు, మొరం తరలింపుపై స్థానికులు వ్యక్తం చేస్తున్న అనుమానాలు వాస్తవమా? కార్యకలాపాలు అనుమతుల పరిధిలోనే ఉన్నాయా? అన్నది అధికారుల క్షేత్రస్థాయి తనిఖీలతో తేలనుంది.

**మెట్ పల్లి సీఐ సురేష్‌బాబు స్పందన**



కుందేలు గుట్టలో అనుమతులు లేకుండా తవ్వకాలు లేదా నిబంధనలకు విరుద్ధంగా మొరం రవాణా జరుగుతున్నట్లు సమాచారం అందితే సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని పరిశీలిస్తామని మెట్‌పల్లి సీఐ సురేష్‌బాబు తెలిపారు. నిబంధనల ఉల్లంఘన నిర్ధారణ అయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. రాత్రివేళల్లో అనుమానాస్పద వాహనాల రాకపోకలపై సమాచారం అందితే పెట్రోలింగ్ పెంచుతామని తెలిపారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన గడ్డం ఇందుప్రియ

**కామారెడ్డి మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం ఇందుప్రియ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు.**

**జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు కుమార్తె వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ.**



కామారెడ్డి రూరల్,ఆగస్టు 16 ( నినాదం ) : కామారెడ్డి జిల్లా జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు గారి కుమార్తె జోనిట వివాహ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వివాహ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వ దించారు. ఈ సందర్భంగా కామారెడ్డి మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం ఇందుప్రియ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలి పారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్ రావు,డిసిసి అధ్యక్షులు ఏలే మల్లి కార్జున్,తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదిం చారు. వివాహ వేడుకకు హాజరైన ప్రముఖులు నూతన వధూవరులకు దాంప త్య జీవితం సుఖసంతోషాలతో,ఆయురా రోగ్యాలతో కొనసా గాలని ఆకాంక్షించారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్.



కామారెడ్డి రూరల్ ఆగస్టు 16 ( నినాదం ) : తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆదివారం కామారెడ్డి జిల్లా బిచ్కుందకు విచ్చే శారు. జుక్కల్ శాసనసభ్యులు తోట లక్ష్మీకాంతారావు కుమార్తె వివాహ విందు కార్యక్రమానికి హాజరయ్యేందుకు బిచ్కుందకు చేరుకున్న ముఖ్య మంత్రిని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మర్యాదపూర్వకంగా కలిశా రు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ముఖ్యమంత్రికి పుష్ప గుచ్ఛం అందించి స్వాగతం పలికారు. అనంతరం జిల్లాలోని వివిధ అభి వృద్ధి,సంక్షేమ కార్యక్రమాల అమలుకు సంబంధించిన అంశాలపై ముఖ్య మంత్రితో మర్యాదపూర్వకంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,అధికారులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### ఓటరు జాబితాల సవరణపై

## కాంగ్రెస్ సమీక్ష సమావేశం



బిక్కనూర్, ఆగస్టు16(నినాదం): హైదరాబాద్‌లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) పై నిర్వహించిన సమావేశంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్ చార్జి మీనాక్షి నటరాజన్ పాలొ న్నారు. ఈ సందర్భంగా పీసీసీ ప్రధా న కార్యదర్శి ఇంద్రకరణ్ రెడ్డితో ఆమె సమావేశమయ్యారు. ఓటరు జాబితాల సవరణ ప్రక్రియతో పాటు పార్టీ సంస్థాగత నిర్మాణం, గ్రామస్థాయి కమిటీల బలోపేతం, ప్రజా సమస్యల పరిష్కారం వంటి అంశాలపై చర్చించారు.
అనంతరం మీనాక్షి నటరాజన్ మాట్లాడుతూ, పార్టీ కార్యకర్తలు క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరువ కావాలని సూచించారు. ప్రతి అర్హుడైన వ్యక్తి ఓటరుగా నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.




### వర్షాకాల ప్రమాదాల నివారణకు

## కలుపు మొక్కలు, పొదల తొలగింపు



భిక్కనూర్,ఆగస్టు16(నినాదం):వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా, విద్యుత్ ప్రమాదాలను నివారించేందుకు భిక్కనూర్ 16వ వార్డులో కలుపు మొక్కలు, పొదల తొలగింపు కార్యక్రమాన్ని చేపట్టారు. వార్డు సభ్యుడు కర్రోల రాజు ఆధ్వర్యంలో జేసీబీ సహాయంతో ఈ పనులను నిర్వహించారు. రహదారుల వెంట, విద్యుత్ తీగలకు సమీపంలో పెరిగిన కలుపు మొక్కలు, పొదల కారణంగా వర్షాకాలంలో ప్రమాదాలు సంభవించే అవకాశం ఉన్నందున ముందస్తు జాగ్రత్తల్లో భాగంగా వాటిని తొలగించినట్లు వార్డు సభ్యుడు తెలిపారు. ప్రజల భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ చేపట్టిన ఈ కార్యక్రమంలో స్థానికులు పాల్గొని సహకరించారు.

### రజత పతక విజేత రష్మితకు

## అలీ షబ్బీర్ ఘన సన్మానం

**మొదటి పేజి తరువాయి**

ఈ సందర్భంగా రిశ్వీత సుంచనకోట మాట్లాడుతూ తనను సన్మానించి ప్రోత్సహించి ఆర్థిక సహాయం అందించిన షబ్బీర్ అలీకి కృతజ్ఞతలు తెలిపారు. యువ క్రీడాకారులను ప్రోత్సహించడం ద్వారా మరింత మంది ప్రతిభావంతులు అంతర్జాతీయ స్థాయికి ఎదిగే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి,ఐరేని సందీప్ కుమార్,సుదర్శన్,గోనె శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఆత్మీయ కలయికకు వేదికైన వేడుక..

**మొదటి పేజి తరువాయి**



ఈ సందర్భంగా ముఖ్యమంత్రితో కొద్దిసేపు ఆత్మీయంగా ముచ్చటించిన మద్ది చంద్రకాంత్ రెడ్డి, శాలువాతో సత్కరించి తన అభిమానాన్ని చాటుకున్నారు. అనంతరం వివాహ వేడుకలో పాల్గొని పలువురు ప్రజాప్ర తినిధులు, అధికా రులు, నాయకులతో ఆప్యాయంగా పలకరించారు. ఈ వేడుక రాజకీయ, సామాజిక, సాంస్కృతిక రంగాలకు చెందిన ప్రముఖుల సమక్షంలో సాదరంగా సాగింది.